

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లాసంపుటి : 11 సంచిక : 270 మంగళవారం 29 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

1.66 లక్షల మంది అనర్హులు

- అక్టోబర్ 9న ఓటర్ల తుది జాబితా
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో అవసరమైన వివరాలు నింపలేదని ఓటర్లకు నోటీసులు జారీ
- 44,24,411 మంది విచారణను ఆదివారానికి పూర్తి చేసింది.
- తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 9న విడుదల
- 1.66 లక్షల మందిని అనర్హులుగా తేల్చిన ఈసీ



అమరావతి

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో అవసరమైన వివరాలను నింపకపోవడం, తప్పులు, అసంపూర్ణంగా సమాచారాన్ని అందించడం వంటి కారణాలతో నోటీసులు అందుకున్న 44,24,411 మంది ఓటర్లకు సంబంధించిన విచారణను భారత ఎన్నికల సంఘం ఆదివారానికి పూర్తి చేసింది.


అనర్హులుగా 1,66,279 మంది : నోటీసులు అందుకున్న 44,24,411 మంది ఓటర్లలో 1,66,279 మందిని అనర్హులుగా తేల్చింది. 42,01,092 మందిని తుది జాబితాలో కొనసాగించాలని నిర్ణయించింది. మరో 57,040 మంది విచారణ పూర్తయినప్పటికీ వారు సమర్పించిన ఆధారాల పరిశీలన కొనసాగుతోంది. 4,434 మంది విచారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. అర్హులుగా 96 శాతం మంది : జులై 31న ఎన్నికల సంఘం ముసాయిదా జాబితా విడుదల చేసింది. 3,71,38,182 మంది ఓటర్ల వివరాలను అందులో ప్రచురించింది. ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు సరిగ్గా నింపలేదనే కారణంతో 44,28,845 మందికి నోటీసులిచ్చింది. దాదాపు విచారణ పూర్తి చేసి 96 శాతం మందిని - మిగతా 3లో

'సర్' వివాదం
సీఈసీ రాజీనామాకు ఖర్గే డిమాండ్.. ప్రతిపక్షంపై నడ్డా ఫైర్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాల విమర్శలు
- ఖర్గే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా



నేపాల్‌లో జలవిలయం..



- 6 సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ
- ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి
- పరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు
- హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు

తుఫాన్ నష్టం

- 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు
- 1,734 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం
- ఎన్యుమరేషన్‌లో వేగం పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు



అమరావతి

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టంపై అందిన ప్రాథమిక నివేదికలు, ఇప్పటివరకు జరిగిన ఎన్యుమరేషన్ పురోగతిని మంత్రి సమీక్షించారు. తుఫాన్ ప్రభావంతో వివిధ జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టాన్ని పక్కాగా గుర్తించడం అత్యంత ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధిత రైతుల వివరాల నమోదులో ఎలాంటి లోపాలకు తావులేకుండా, - మిగతా 3లో

భారత్‌తో మాది మంచి భాగస్వామ్యం

- కానీ ఉపయోగించుకోలేకపోయాం: ఆస్ట్రేలియా ప్రధాని
- భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్యం మరింత పెరగాల్సి ఉందన్న అల్బనీస్
- ప్రధాని మోదీతో కలిసి సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్న ఆస్ట్రేలియా ప్రధాని
- డిసెంబరులో భారత్‌కు వ్యాపార ప్రతినిధి బృందంతో పర్యటన



తెలంగాణ సీజేకు ప్రమోషన్

- ముగ్గురు జడ్జిలను సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
- మూడు రాష్ట్రాల హైకోర్టు సీజేలను సుప్రీంకోర్టు జడ్జీలుగా పదోన్నతికి సిఫారసు
- తెలంగాణ, గుజరాత్, దిల్లీ హైకోర్టు సీజేల పదోన్నతికి సిఫారసు
- నేటి సమావేశంలో సిఫారసుకు ఆమోదం తెలిపిన కొలీజియం



రిజర్వాయర్ల నిర్వహణకు రూ.160 కోట్లు విడుదల



- మంత్రి నిమ్మల రామానాయుడు
- గత ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించి రైతులకు కొండంత భరోసా కల్పించారు
- ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న పరిమిత జల వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి

అమరావతి

కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) పనులకు సంబంధించి రూ.160 కోట్ల బిల్లులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై, దెబ్బతిన్న సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాడిలో పెడుతోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించి రైతులకు కొండంత భరోసా కల్పించారని - మిగతా 3లో



హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను తరిమికొట్టాం

- హెజ్‌బొల్లా మాజీ నాయకుడు హసన్ నస్రల్లా వర్ధంతి సందర్భంగా మొజ్తబా ఖమేనీ ఇరాన్ పౌరులను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశం
- అమెరికా మళ్లీ దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ విదేశాంగమంత్రి వార్నింగ్
- త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతాం
- హర్మూజ్ జలసంధిలో శత్రుదేశాలు స్వేచ్ఛగా సంచరించకుండా తమ దళాలు అడ్డుకున్నాయి

జలవనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- జలవనరులు కలుషితం కాకుండా చూడాలని ఆదేశం
- ఆక్వా వ్యర్థాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- ఆక్వా వ్యర్థాల నుంచి వచ్చే అనర్థాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు
- ప్రాసెసింగ్ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలుకు ప్రత్యేక పర్యవేక్షణ
- పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, భూగర్భ జలాలు కాలుష్యం బారినపడుతున్నాయి



అమరావతి

ఆక్వా వ్యర్థాల కారణంగా జలవనరులు కలుషితం కాకుండా నిబం ధనలు కఠినంగా అమలు చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? ఆదేశించారు. రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న ఆక్వా ప్రాసెసింగ్, ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు నిర్దేశిత పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాల న్నారు. ఆక్వా కాలుష్యంపై ఇవాళ మంగళగిరిలోని క్యాంపు కార్యాల యంలో ఆయన సమీక్ష నిర్వహించారు. శుద్ధి చేయని ఆక్వా వ్యర్థాల్లో పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, భూగర్భ జలాలు కాలుష్యం - మిగతా 3లో

1.66 లక్షల మంది అనర్హులు

-మొదటిపేజీ తరువాయి

అర్హులుగా తేల్చింది.

మిగతా 3,27,09,337 ఓటర్లలో 3,27,08,479 మందిని తుది జాబితాలో కొనసాగించేందుకు అర్హులుగా గుర్తించింది. మరో 858 మందికి సంబంధించిన విచారణ పెండింగ్‌లో ఉంది. ఓటు హక్కు నమోదుకు కొత్తగా వచ్చిన ఫాం-6లలో 85,736, చిరునామాలు, పేర్లు, ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులకు వచ్చిన ఫాం-8లలో 40,991, అనర్హుల ఓట్లు తొలగించాలంటూ వచ్చిన ఫాం-7లలో 9,296 దరఖాస్తుల విచారణ పెండింగ్‌లో ఉంది.

పెండింగ్ దరఖాస్తుల విచారణను అక్టోబరు 5కల్లా పూర్తిచేసి 9న తుది జాబితా ప్రచురించనుంది.

అత్యధికంగా అనంతపురం జిల్లాలో

నోటీసులందుకున్న ఓటర్లలో అత్యధికంగా అనంతపురం జిల్లాలో 22,943 మంది, తిరుపతి జిల్లాలో 19,596 మంది, పల్నాడులో 18,843 మంది, ఎన్టీఆర్ జిల్లాలో 12,509, అన్నమయ్యలో 12,098 మంది, శ్రీసత్యసాయి జిల్లాలో 11,227 మందిని అనర్హులుగా తేల్చారు.

గుర్తించిన లోపాలు

ఎన్యూమరేషన్ పత్రాల పరిశీలనలో తల్లిదండ్రులు -- పిల్లల మధ్య వయస్సు తేడా 15 ఏళ్ల కంటే తక్కువగా, 50 ఏళ్ల కంటే ఎక్కువగా నమోదు కావడం, ఓటరు--తాత లేదా నాన్నమ్మ మధ్య వయస్సు తేడా 40 ఏళ్ల కంటే తక్కువగా ఉండటం వంటి



లోపాలను అధికారులు గుర్తించారు. అలాగే ప్రస్తుత జాబితా, 2002 జాబితాలో తండ్రి పేరులో తేడాలు ఉండటం, ఒకే తల్లిదండ్రులకు చెందిన పిల్లల మధ్య వయస్సు తేడా 9 నెలల కంటే తక్కువగా నమోదు కావడం, ఓటర్ల పేర్లు, తల్లిదండ్రుల వివరాల్లో తప్పులు వంటి లోపాలు కూడా వెలుగుచూశాయి.

విజయవాడ ఉత్సవం-2.0ను విజయవంతం చేద్దాం

కేశినేని శివనా ధ్

విజయవాడ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశానికి చాటడమే లక్ష్యం -మంత్రి సత్య కుమార్ యాదవ్

విజయవాడ : విజయవాడ నగర సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు పర్యాటక రంగం, స్థానిక వ్యాపారాలకు కొత్త అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటకశాఖ, సహకారం తో సొసైటీ ఫర్ వైబ్రేశీట్ విజయవాడ వారు నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవం--2.0కు కర్టెన్ రైజర్ కార్యక్రమం ఘనంగా జరిగింది.గత ఏడాది ప్రజల భాగస్వామ్యంతో విజయవాడ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో, ఈ ఏడాది మరింత వైభవంగా విజయవాడ ఉత్సవం--2.0 నిర్వహిస్తున్నట్లు విజయవాడ ఎంపీ,కేశినేని చిన్ని తెలిపారు. విజయవాడ ఉత్సవం నిర్వహణకు తాను చేసిన ఆలోచనకు ప్రభుత్వం, మంత్రులు, ప్రజలు, వివిధ వర్గాల నుంచి లభిస్తున్న సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సాంస్కృతిక కార్యక్రమం కాదని, విజయవాడ నగర బ్రాండ్‌ను మరింతగా పెంచడంతో పాటు పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఉపాధి అవకాశాలకు వేదికగా నిలవాలన్నదే ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.దసరా సందర్భంగా విజయవాడకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, నగర ప్రజలు వారికి ఆతిథ్య భావంతో స్వాగతం పలకాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. ప్రతి ఇల్లు, ప్రతి వ్యాపార సంస్థ దసరా, విజయవాడ ఉత్స వాల సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించుకుని నగరాన్ని పండుగ వాతావరణంలోకి తీసుకురావాలని కోరారు. విజయవాడ ఉత్సవానికి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల ద్వారా స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, కళాకారులు తదితర వర్గాలకు ఆదాయ, ఉపాధి అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు.

650 స్టాళ్లతో నేషనల్ సరస్ మేళా

విజయవాడ పున్నమి ఘాట్‌లో తొలిసారిగా నేషనల్ సరస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ చిన్ని తెలిపారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల మహిళలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించి మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మొత్తం 650 స్టాళ్లు ఏర్పాటు చేస్తుండగా, వాటిలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలకు 230 స్టాళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు.మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో



ఇలాంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో విజయవాడ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, మంత్రి కందుల దుర్గేష్, ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అందిస్తున్న సహకారానికి ఎంపీ చిన్ని కృతజ్ఞతలు తెలిపారు.

విజయవాడ వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాం: మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడకు చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఉత్సవాల ద్వారా నగర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నామని తెలిపారు.విజయవాడ ఉత్సవాల ఆలోచన చేసి, ప్రజల భాగస్వామ్యంతో వాటిని నిర్వహించేందుకు చొరవ తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని అభినందనీయుడని అన్నారు. ఉత్సవాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు.దసరా సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ ఉత్సవాలు కేవలం సాంస్కృతిక కార్యక్రమం కాదని, పర్యాటక అభివృద్ధి, స్థానిక ఉపాధి, వ్యాపార అవకాశాల పెంపునకు వేదికగా నిలుస్తాయని చెప్పారు. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కుటుంబాలను బలోపేతం చేస్తుందని, మహిళా సంక్షేమ కార్యక్రమాలు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తున్నాయని మంత్రి తెలిపారు. విజయవాడ ఉత్సవాల స్ఫూర్తితో ధర్మవరంలో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్ సత్య కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా,వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభివివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

జాతీయ రాజకీయాల్లో జగన్ దారెటు

హైదరాబాద్ : కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, సవరణ చట్టంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోషల్ మీడియాలో చేసిన ప్రకటన జాతీయ స్థాయిలో పెద్ద దుమారాన్నే రేపింది. పరీక్ష రాసే విద్యార్థే ఎగ్జామినర్‌ను నియమించుకున్నట్లుగా ప్రభుత్వమే సీఈసీని ఎంచుకోవడం ఏంటి " అని జగన్ లేవనెత్తిన ప్రశ్న సహేతుకమైనదే అయినప్పటికీ, దానికి ఆయన ఎంచుకున్న సమయం, గతంలో ఆయన పార్టీ తీసుకున్న పార్లమెంటరీ నిర్ణయాలు ఆయన రాజకీయ విధానాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. నిన్నటివరకు కేంద్ర చట్టాలకు సభలో మద్దతు పలికి, ఇప్పుడు విమర్శలకు దిగడంపై జాతీయ విపక్షాలు జగన్ మోహన్ రెడ్డిని ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ మహువా మొయిత్రా సోషల్ మీడియా వేదికగా జగన్‌కు నేరుగానే ఘాటు కౌంటర్ ఇచ్చారు. వ్యవస్థలను ధ్వంసం చేసే వారికి ముందు పార్లమెంట్‌లో మద్దతు ఇవ్వడం ఆపండి.. ఆ తర్వాత గ్యాలరీ సమాధానాల కోసం మాట్లాడండి అంటూ ఆమె నేరుగా విమర్శలు గుప్పించారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి ని తప్పిస్తూ కేంద్రం తీసుకువచ్చిన బిల్లుకు పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ మద్దతు పలికిన విషయాన్ని, కనీసం వాకౌట్ కూడా చేయకపోవడాన్ని ఈ సందర్భంగా జాతీయ నేతలు గుర్తు చేస్తున్నారు.వైఎస్ జగన్ రాజకీయ విధానంలో అనుసరిస్తున్న అంశాల వారీ మద్దతు వ్యూహమే ఆయనను డిఫెన్స్‌లో పడేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలోని బీజేపీకి దాదాపు ప్రతి కీలక బిల్లు



ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్, ఢిల్లీ సర్వీసెస్ బిల్లు, ఈసీ నియామక బిల్లు ముందస్తుగా మద్దతు పలికి, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక అవే నిర్ణయాలను తప్పుపట్టడం వల్ల ఆయన రాజకీయ విశ్వసనీయత దెబ్బతింటోంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి బీజేపీ విధానాలను మొదటి నుంచీ సైద్ధాంతికంగా వ్యతిరేకిస్తుంటే, జగన్ మాత్రం సొంత రాష్ట్రాభివృద్ధి లేదా ఇతర సమీకరణాల పేరుతో కేంద్రానికి సహకరించారు. అయితే ఇప్పుడు ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత, ఎన్నికల కమిషన్ తీరుపై సొంతంగా అనుమానాలు వచ్చినప్పుడు మాత్రమే గళం విప్పడం వల్ల, జాతీయ విపక్షాలు ఆయనను సులభమైన రాజకీయ అవకాశవాది గా చూసే పరిస్థితి ఏర్పడింది. ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం లేదా పొలిటికల్ ఐడియాలజీ లేకపోవడం వల్లనే ఆయన తీరుపై ఇలాంటి విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ వంటివి జగన్ వైఖరిని ఎండగడుతున్నాయి. ముందు పాలసీ ప్రకారం రాజకీయాలు చేయండి.. బీజేపీ తెచ్చే ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో ఓడించకుండా మద్దతు ఇచ్చి, తీరా నష్టం జరిగిన తర్వాత రోడ్డెక్కి మాట్లాడటం వల్ల ఉపయోగం లేదు అని ఆయా పార్టీలు హెచ్చరిస్తున్నాయి. కేంద్రంతో వైఎస్సార్‌సీపీకి ఉన్న లోపాయికారీ అవగాహన వల్లే వారు ఇలా సగం దూరంలో ఆగిపోతున్నారనే ప్రచారం వ్యాపిస్తోంది. ఈ పరిణామాలు జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు , జాతీయ ఇమేజ్‌కు పెద్ద పరీక్షగా మారాయి. మారుతున్న రాజకీయాల్లో మధ్యస్థ వైఖరి, అవకాశవాద మద్దతు పనిచేయదని, ఏదో ఒక వైపు స్పష్టమైన స్టాండ్ తీసుకోవాల్సిందేనని ఈ వివాదం స్పష్టం చేస్తోంది. మరి ఇప్పటికైనా జగన్ తన జాతీయ రాజకీయ విధానంపై స్పష్టత తెచ్చుకుంటారో లేదా ఇలాగే డబుల్ గేమ్ విమర్శలను ఎదుర్కొంటూ సాగుతారో వేచి చూడాలి.

తుఫాన్ నష్టం..

-మొదటిపేజీ తరువాయి

ప్రతి రైతు పంట నష్టాన్ని సమగ్రంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యానవన శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 89 మండలాలు, 351 గ్రామాల్లో ఉద్యానవన పంటలు ప్రభావితమయ్యాయి. మొత్తం 1,734 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతినగా, 5,777 మంది రైతులు పంట నష్టానికి గురైనట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటివరకు 445 హెక్టార్లకు సంబంధించి 950 మంది రైతుల పంట నష్టం ఎన్యుమరేషన్‌ను పూర్తి చేశారు. ఇంకా 1,289 హెక్టార్లకు సంబంధించిన పంట నష్టం వివరాలను నమోదు చేయాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం 190 మండలాల్లోని 1,229 గ్రామాలు తుఫాన్ ప్రభావానికి గురయ్యాయి. మొత్తం 71,796 మంది రైతులకు పంట నష్టం జరిగినట్లు గుర్తించగా, సుమారు 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటివరకు 19 మండలాల్లోని 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల పంట నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్‌ను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రస్తుత ఎన్యుమరేషన్ పురోగతిని సమీక్షించిన మంత్రి అచ్చెన్నాయుడు, ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు సహా క్షేత్రస్థాయి సిబ్బంది పంట నష్టాల ఎన్యుమరేషన్‌ను అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంగా తీసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, ఏ ఒక్క బాధిత రైతు వివరాలు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని మంత్రి స్పష్టం చేశారు. పంట నష్టం వివరాల నమోదులో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలని, వాస్తవంగా నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, జిల్లాల వారీగా, పంటల వారీగా సమగ్ర నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు.

రిజర్వాయర్ల నిర్వహణకు రూ.160 కోట్లు విడుదల

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న పరిమిత జల వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతుల భాగస్వామ్యంతోనే సాగునీటి నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఓఅండ్ఎం పనులకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీనివల్ల సాగునీటి వ్యవస్థ నిర్వహణ తీవ్రంగా దెబ్బతిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే ఓఅండ్ఎం పనుల కోసం రూ.1,320 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. కాలువల్లో పూడికతీత, లాకులు, షట్టర్లు, రోప్‌ల మరమ్మతులు వంటి అత్యవసర పనులకు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించలేదని మంత్రి విమర్శించారు. చివరకు సాగునీటి వ్యవస్థలో అవసరమైన గ్రీజు పెట్టడం వంటి చిన్నపాటి నిర్వహణ పనులకు కూడా నిధులు అందని పరిస్థితి నెలకొందని తెలిపారు. కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల నిర్వహణకు అవసరమైన నిధులను అందుబాటులో ఉంచుతూ, సాగునీటి వ్యవస్థను నిరంతరం సమర్థవంతంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రైతుల ప్రయోజనాలు, సాగునీటి భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

జలవనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

బారినపడుతున్నాయని పవన్ కల్యాణ్ చెప్పారు. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ



తింటున్నాయని వివరించారు. జలవనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వెలువడుతున్న కాలుష్య ప్రభావం, నివారణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 119 ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, 12 ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయని పీసీబీ అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అక్కడ చేసే తనిఖీలు, నమూనాల సేకరణ, పరీక్షల నిర్వహణకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ క్రమంలో స్పందించిన ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లలో క్రమం తప్పకుండా నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని అధికారులు సూచించారు. తద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి నివారించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఉల్లంఘనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా యూనిట్లు పర్యావరణ ప్రమాణాలు సమర్థవంతంగా పాటించేలా చేయడమే లక్ష్యమని పవన్ స్పష్టం చేశారు. పరవాడ కాలుష్యంపై పవన్ స్పందన : మరోవైపు అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ సమీపంలోని డ్రెయిన్లు, వర్షపు నీటి కాలువల్లో నల్లటి రంగుతో కూడిన నీరు ప్రవహిస్తోందని దీంతో దుర్వాసన వస్తోందని శుక్రవారం నాడు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరు వీడియో పోస్ట్ చేశారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? స్పందించారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో పర్యటించి వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. వీడియో ఆధారంగా ఆయా ప్రాంతాల్లోని మురుగు కాలువల్లో తనిఖీలు చేపట్టారు. శుద్ధి చేయని వ్యర్థాలతో కూడిన నీటిని ఇందులోకి విడుదల చేసినట్టు గుర్తించారు. ఈ మేరకు దీనిపై వివరణ కోరుతూ 95 కంపెనీలకు షోకాజ్? నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షపు నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మురుగునీరు లేదా కలుషిత నీటిని బయటకు విడుదల చేయరాదని చెప్పారు. ఎఫ్లుయెంట్, ప్రమాదకర వ్యర్థాలను క్రమం తప్పకుండా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని అధికారులు తెలిపారు. శుద్ధి చేసిన వ్యర్థాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని కనీసం ఆరు నెలల పాటు భద్రపరచాలన్నారు. కన్‌సెంట్ టు ఆపరేట్ , హాజర్డస్ వేస్ట్ అనుమతుల నిబంధనలను కచ్చితంగా పాటించాలని చెప్పారు. అక్రమంగా మురుగునీరు, ప్రమాదకర వ్యర్థాలు, ఉప ఉత్పత్తుల వంటి వాటిని విడుదల చేస్తున్నట్లు నిర్ధారణయితే ఆయా పరిశ్రమలపై పర్యావరణ నిబంధనలను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న పరిశ్రమలను ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే షోకాజ్ నోటీసులపై స్పందించేందుకు పరిశ్రమలకు ఏడు రోజుల సమయమిచ్చారు. నిర్దేశిత సమయంలో సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మేరకు తీసుకున్న చర్యలను వివరిస్తూ ఒక నివేదికను ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. మరోవైపు అధికారుల చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే షోకాజ్ నోటీసులపై స్పందించేందుకు పరిశ్రమలకు ఏడు రోజుల సమయమిచ్చారు. నిర్దేశిత సమయంలో సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మేరకు తీసుకున్న చర్యలను వివరిస్తూ ఒక నివేదికను ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. మరోవైపు అధికారుల

కమల్ అమృత్ వాణి-270



మార్గభ్రష్టోపి యః పంథాః పునర్మార్గం విచిన్వతే।
స ఏవ గంతుమర్హేత న హి భ్రాంతిః పరాజయః॥
తాత్పర్యం. జీవిత ప్రయాణంలో కొన్నిసార్లు మనం తప్పుదారి పట్టవచ్చు.
తప్పు జరిగిందని తెలుసుకోవడం అవమానం కాదు.తప్పును గుర్తించి దిద్దుకోవడమే నిజమైన విజ్ఞత.తప్పు దారిలో ముందుకు వెళ్లడం కంటే సరైన మార్గానికి తిరిగి రావడం గొప్ప విషయం.మన పొరపాట్లను దాచడం వల్ల అవి పెరుగుతాయి;వాటిని అంగీకరించడం వల్ల పరిష్కారం మొదలవుతుంది.తప్పిదం మన ప్రయాణానికి ముగింపు కాదు., సరిదిద్దుకునే అవకాశం.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

హోటల్‌లో ప్లాస్టిక్ వినియోగిస్తే రూ.5 వేల జరిమానా

-ప్లాస్టిక్ పేపర్లు, వస్తువులు వినియోగించవద్దని అధికారుల హెచ్చరిక





వేంపల్లె సెప్టెంబరు 28 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వేంపల్లె ప్రత్యేక అధికారి, డివిజన్ల అభివృద్ధి అధికారి, ఎంపీడీవో ఆదేశాల మేరకు వేంపల్లె కార్యనిర్వహణ అధికారి, డివ్యూటీ ఎంపీడీవో సోమవారం పులివెందుల రోడ్డులోని కొండయ్య హోటల్‌ను వర్యవేక్షించారు.హోటల్‌లో ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్‌కు సంబంధించిన ఇతర వస్తువులను వినియోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు హోటల్ యజమానికి సూచనలు చేశారు. ఇకపై ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు మళ్లీ గుర్తిస్తే రూ. 5,000 జరిమానా విధిస్తామని యజమానిని హెచ్చరించారు.పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు హోటళ్లు, వ్యాపార సంస్థల నిర్వాహకులు అధికారుల సూచనలను పాటించాలని కోరారు.

రేకలకుంట పంచాయతీలో రూ.18 లక్షలతో మూడు నూతన శుద్ధజల కేంద్రాలకు భూమి పూజ





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 28

మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.18 లక్షల పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులతో మూడు నూతన నీటి శుద్ధీకరణ కేంద్రాల నిర్మాణానికి సోమవారం వైభవంగా భూమి పూజ నిర్వహించారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఒక్కో కేంద్రానికి రూ.6 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. రేకలకుంట పంచాయతీ పరిధిలోని బాగాదివల్లె, గొల్లపల్లి, డి.అగ్రహారం గ్రామాల్లో ఈ శుద్ధజల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. బి.మఠం మాజీ మండల అధ్యక్షుడు మాలేపాటి సుబ్బారావు, మండల అభివృద్ధి అధికారి రామచంద్రరెడ్డి, సహాయ పథక అధికారి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ నీటి శుద్ధీకరణ కేంద్రాలు అందుబాటులోకి వస్తే తమ గ్రామాల్లో రోగాల బారిన పడకుండా సురక్షితమైన తాగునీరు అందుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఏళ్ల నాటి తాగునీటి తిప్పలను తీర్చేందుకు కృషి చేసిన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మిట్టమల్లేశ్వరునికి అభిషేకాలు విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అర్టన్ సెప్టెంబర్ 28



పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయకత్వాన్ని కలిసిన పులివెందుల ఉద్యోగులు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28



పులివెందుల తాలూకా ఉద్యోగుల ప్రతినిధి బృందం సోమవారం విజయవాడలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయక త్వాన్ని మర్యాద పూర్వకంగా కలిసింది. కడప జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు అనుమతితో జరిగిన ఈ భేటీలో, రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. రమణ తో ఉద్యోగులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే మూడు నెలల్లో జరగనున్న పులివెందుల తాలూకా ఎన్నికలపై ఈ ప్రాంత ఉద్యోగులకు ఉన్న అనుమానాలను వివరించి రాష్ట్ర నాయకత్వానికి నుండి భరోసా తీసుకున్నారు, దీనిపై రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ స్పందిస్తూ, ఎన్నికల నిర్వహణపై ఉద్యోగులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని భరోసా ఇచ్చారు. తాలూకా ఎన్నికలను రాష్ట్ర నాయకత్వం నిర్వహించదని తాలూకా ఎన్నికలు నిర్వహించే పూర్తి బాధ్యత, నిర్ణయాధికారం కడప జిల్లా అధ్యక్షులు బలవనూరు శ్రీనివాసులు కి మాత్రమే ఉంటుంది. తప్పుడు ప్రచారాలు చేసే వారి మాటలను ఎవరూ పట్టించుకోవద్దు. కచ్చితంగా జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో, వారి అనుమతితోనే పారదర్శకంగా పులివెందుల ఎన్నికలు జరుగుతాయి" అని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పులివెందుల తాలూకా సహాధ్యక్షులు సుకుమార్, ఉద్యోగ ప్రతినిధులు నరేష్, రమణయ్య, గంగ శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వృషభాచలేశ్వరస్వామి ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ గదులకు వేలం

-ఈ నెల 30న బహిరంగ వేలం.. రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలి

వేంపల్లె సెప్టెంబరు 28 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఎనిమిది షాపు గదులను లీజుకు ఇచ్చేందుకు ఈ నెల 30న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కడప సుభాష్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి దేవాదాయశాఖ అధికారులతో పాటు దేవస్థానం పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ, సభ్యుల సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న టెండర్‌దారులు రూ. 1,00,000 డిపాజిట్ మొత్తాన్ని నగదు లేదా డీడీ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈఓ సూచించారు. వేలానికి సంబంధించిన ఇతర నిబంధనలు, వివరాలను దేవస్థాన కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు.

-భక్తులకు దర్శన వేళలు

పాపాఘ్ని నదీ తీరంలోని ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వరస్వామివారి ఆలయంలో భక్తులకు దర్శన వేళలను కూడా దేవస్థానం ప్రకటించింది. సాధారణ రోజుల్లో ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు స్వామివారి దర్శనానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి శనివారం, పండుగ రోజుల్లో ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శనం కల్పిస్తామని, సాయంత్రం వేళల్లో యథావిధిగా దర్శనానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు నిర్ణయించిన సమయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈఓ కోరారు.



రేకలకుంట--బ్రహ్మంగారి మఠం రహదారికి అనుమతులు మంజూరు చేయాలి

-కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి వినతి

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 28

మండల పరిధిలోని రేకలకుంట నుంచి బ్రహ్మంగారి మఠం వరకు నూతన రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి కోరారు. సోమవారం కడపలోని తెలుగుగంగ ప్రాజెక్టు కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. రేకలకుంట--బ్రహ్మంగారి మఠం మధ్య రహదారి నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు ఎంతగానో మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, వ్యాపారులతో పాటు నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి నిర్మాణానికి సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పందిస్తూ.. రహదారి నిర్మాణానికి సంబంధించి పరిశీలించి, అనుమతుల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కానాల మల్లికార్జున రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చెయ్యాలి

-బాధితులకు నష్టపరిహారం , ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

-ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పులివెందుల పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ వాసుల ఇళ్ల తొలగింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించడంతో పాటు ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు కేటాయించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.?రాజీవ్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని,వరిహారం,నివాస సౌకర్యం కల్పించాలని కొంతకాలంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే సోమవారం



అధికారులు మరోసారి ఇళ్లను తొలగించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నించడంతో,స్థానికులు తీవ్ర ఆందోళనతో విషయాన్ని వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.?దీంతో వైఎస్ మనోహర్ రెడ్డి,వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు హోల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్,సీనియర్ నాయకులు కోడి రమణ తదితరులతో కలిసి ఆర్డీఓను నేరుగా కలిసి సమస్య తీవ్రతను వివరించారు. బాధితుల నివాస భద్రత,జీవనోపాధిని పరిగణనలోకి తీసుకుని మానవతా దృక్పథంతో నిర్ణయం తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.?దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు.బాధితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం అందించి, ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు పూర్తి చేసేంతవరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఆదేశిస్తూ హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ నాగరాజు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

డైవర్షన్ రాజకీయాలకు కూటమి ప్రభుత్వ ప్రయత్నం

-సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను మానుకోవాలి

-మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28

వైకాపా పార్టీ నేతృత్వంలో చేస్తున్న పోరాటాలను మరుగునవరిచేందుకు కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, సచివాలయ వ్యవస్థను నిర్వీరం చేసే ప్రయత్నాలు సరికాదని పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సచివాల వ్యవస్థ పై కూటం ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఆయన ఆక్షేపిస్తూ కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోట అక్రమాలపై ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా ఎప్పుడో జరిగినటువంటి సచివాలయ నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరికాదని, వైకాపా ప్రభుత్వ హయాంలో పారదర్శకతో 1,25,000 సచివాలయ ఉద్యోగాలతో ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆనాటి సచివాలయ వ్యవస్థ పై కేంద్రం మరియు ఇతర రాష్ట్రాలలో ప్రత్యేక చర్చ జరిగిందని అలాంటి వ్యవస్థపై కూటమి ప్రభుత్వ ఆరోపణలు సరికాదని, మెగా డీఎస్సీ అక్రమాలపై అధికారంలో ఉన్న పార్టీ పై వస్తున్న ఆరోపణలను విచారణ జరిపి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని అలా కాకుండా వాటిని కప్పిపుచ్చుకునేందుకు సచివాల వ్యవస్థ పై ఆరోపణలు సరికాదని, మెగాడిఎస్సి అక్రమాలపై మరియు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ధర్నాలు చేస్తుంటే గంజాయి బ్యాచ్ అంటూ అవగాహన చేయడం సరికాదని ఇప్పటికైనా సచివాలయ ఉద్యోగ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని లేని పక్షంలో 1,25,000 మంది ఉద్యోగుల ఆర్తనాధాలకు కూటమి ప్రభుత్వం బలి కావలసి ఉంటుందని తెలుపుతూ రానున్న వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన ముందుంటా

-వైఎన్ మనోహర్ రెడ్డి చొరవతో తాగునీటి సమస్య పరిష్కార మార్గం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఏ సమస్య తలెత్తిన ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి మార్గం చూపుతానని వైయన్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగావురం గత కొంతకాలంగా పెద్దరంగావురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారానికి మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యను గుర్తించి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సొంత నిధులతో బోర్ మోటార్‌ను మరమ్మతు చేయించిన విషయం తెలిసిందే.తాజాగా గ్రామంలోని మరో బోర్ మోటార్‌కు అవసరమైన విద్యుదీకరణ పనులను వైఎన్ మనోహర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఏర్పాటు చేయించారు. దీంతో ఆ బోర్ ద్వారా కూడా ప్రజలకు తాగునీరు



అందుబాటులోకి రానుంది. అదేవిధంగా గ్రామంలో ఎక్కడెక్కడ పైప్‌లైన్ లీకేజీలు, నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలు ఉన్నాయో పరిశీలించి, ఆయా సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిష్కరించే చర్యలు చేపట్టారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకుంటూ, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు హోల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణ, యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, చెన్నకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ సేవలపై తల్లులకు విస్తృతంగా అవగాహన

-ఘనంగా "అంగన్వాడీ ఉత్సవాలు"

-ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రాజ్యలక్ష్మి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28

పులివెందులలోని మారుతీహాల్ రోడ్డు సమీపంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రంలో "అంగన్వాడీ ఉత్సవాలు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా,సచివాలయ సిబ్బంది,వైద్యారోగ్య శాఖ ప్రతినిధులు మరియు మహిళా పోలీస్ పాల్గొని అంగన్వాడీ సేవలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలు,పిల్లల ఎదుగుదల పర్యవేక్షణపై వలు వివరాలను వెల్లడించారు ప్రతి నెలా గర్భిణీలు మరియు బాలింతలకు 3 కేజీల బియ్యం,2 కేజీల రాగి పిండి, 1 కేజీ అటుకులు, 1 కేజీ కందిపప్పు, అర కేజీ నూనె, 5 లీటర్ల పాలు, 25 గుడ్లు, 250 గ్రాముల ఖర్జూరాలు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వేరుశనగ చిక్కీలను మొదటి మరియు మూడవ శుక్రవారాల్లో ఇంటికే అందజేస్తున్నట్లు తెలిపారు. ?7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు చిన్నారులకు నెలకు 2.5 కేజీల బాలామృతం,25 గుడ్లు,2.5 లీటర్ల పాలు రెండు విడతలుగా పంపిణీ చేస్తున్నారు.3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ప్రీ-స్కూల్ కిట్ల ద్వారా ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను



అందిస్తూ,ప్రతిరోజూ వేడివేడి భోజనంతో పాటు రోజూ గుడ్డు, 100 మి.లీ.పాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.కేంద్రంలో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువులను పరిశీలిస్తూ, పోషకాహార లోపం ఉన్న పిల్లల వివరాలను 'నవచేతన' యాప్‌లో నమోదు చేసి అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నట్లు తెలిపారు. విలేజ్ హెల్త్ శానిటైజేషన్ న్యూట్రిషన్ డే ద్వారా టీకాలు వేయడం, పీఎంఎంవీవై పథకం కింద మొదటి కాన్పు గర్భిణీలకు రూ. 5,000/-, రెండో కాన్పులో ఆడపిల్ల జన్మిస్తే రూ. 6,000/- ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. అనంతరం కేంద్రానికి ప్రభుత్వం అందించిన పౌల్యూషన్ ఫ్రీ ఇండక్షన్ స్టవ్, ప్లేట్ గిన్నెలు, పిల్లల ప్లేట్లు మరియు గ్లాసులను పరిశీలించారు. కేంద్రం పరిధిలోని తల్లులందరూ అంగన్వాడీ సేవలను మరియు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా, వార్డు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీస్ మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో కవి సామ్రాట్ గుర్రం జాషువా జయంతి కార్యక్రమం

-తన రచనల ద్వారా సామాజిక మార్పు కోసం పరితపించిన సాహితీవేత్త గుర్రం జాషువా

-న్యాయవాది, హైకోర్టు --- బీసీవీ వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ

కదిలించే వార్త పెనుకొండ, సెప్టెంబర్ 28:

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పద్మభూషణ్, కవి సామ్రాట్, ఆధునిక కవితా పితామహుడు స్వర్గీయ గుర్రం జాషువా 131వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా సామాజిక మార్పు కోసం కృషి చేసిన ప్రముఖ సాహితీవేత్త అని అన్నారు. తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. జాషువా రచించిన 'గబ్బిలం', 'ఫిరదౌసి' వంటి





రచనలు ఆనాటి సామాజిక పరిస్థితులను ప్రతిబింబించాయని శివరామకృష్ణ తెలిపారు. సాహిత్య రంగంలో అనేక అవమానాలు, వివక్షను ఎదుర్కొన్నప్పటికీ జాషువా పట్టుదలతో రచనలు కొనసాగించి సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. గుర్రం జాషువా సాహిత్య సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవాధ్యక్షులు వెంకటేష్, గౌరవ సలహాదారు కదిరప్ప, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్, వాల్మీకి బాబు, కోనాపురం కౌన్సిలర్ మారుతి, కొల్లప్ప శశి, లక్ష్మణ్ నారాయణ నాయక్, నాగరాజు, ఓబులపతి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలు వేద్దాం నేలను బాగు చేద్దాంలి

-లింగాల. కదిలించే వార్త సెప్టెంబర్ 28

వైయస్సార్ కడప జిల్లాడి పి ఎమ్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం లింగాల మండలం లో 5మంది రైతులతో 8ఎకరాల్లో పి ఎమ్ డి ఎస్ వేయించడం జరిగింది.అందులో మురారి చింతలగ్రామంలోనిరైతులు కేతిరెడ్డి పుల్లారెడ్డి మరియు పి. బాబూహుస్సేన్ ఎక్స్ సర్పంచ్)పొలంలో పి ఎమ్ డి ఎస్ వేయడం జరిగింది. అలాగేలింగాల గ్రామంలోని వెన్నపూసవీరన్నారాయణ రెడ్డి(ఎక్స్ ఆర్మీ)చీని తోటలోనూ పి ఎమ్ డి ఎస్ వేయడం జరిగింది. అలాగే అంకెవానిపల్లి లోని దుద్దెకుంట ఉపేందర్ రెడ్డి చీనిలో పి ఎమ్ డి ఎస్ వేయడం జరిగింది.డి ఎమ్ టి భాస్కర్ రెడ్డి మరియు మండలం ఇంచార్జి జయ నాయక్ ఆధ్వర్యంలో ఐ సి ఆర్ పి లు ఖానీంబి, పి వి రమణ, శోభారాణి ల ప్రేరణతో 5మంది రైతుల 8ఎకరాల్లో పి ఎమ్ డి ఎస్ వేయించడం జరిగింది .పి ఎమ్ డి ఎస్ వల్ల ఉపయోగాలను రైతులకు డి ఎమ్ టి భాస్కర్ రెడ్డి వివరించడంజరిగింది. అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగామానుకొని, ప్రతిరైతు నవధాన్యాలను విత్తుకోవడం ద్వారా భూమిలోలోపించిన అన్నిరకాల పోషకాలు సమృద్ధిగా పెరిగి దిగుబడిబాగావస్తుందని, నేల మృదువుగా తయారుఅవుతాదని భాస్కర్ రెడ్డి రైతులకు తెలియచేసారు. తరువాత అక్కులుగారిపల్లి ఐ సి ఆర్ పి యశోద తో 15నవధాన్యాల పి ఎమ్ డి ఎస్ కిట్స్ ను తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎమ్ డి ఎస్ వేసిన రైతులతో పాటు చుట్టుపక్కల రైతులను పిలిచి మోటివేషన్ చేయడం, వారు పి ఎమ్ డి ఎస్ వేసే డేట్స్ ను తీసుకోవడం జరిగింది.వారిని ఫాలో



అప్ చేసే బాధ్యతని అక్కడి ఐ సి ఆర్ పి లకు అప్పచెప్పడము జరిగింది.

నేర చరిత్ర ఉన్న వ్యక్తులు తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకోవాలి

-శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-రౌడీషీటర్లు నత్పవర్తనతో మెలగాలి

-రూరల్ సీఐ శాంతిలాల్

పులివెందుల రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 28

పులివెందుల రూరల్ పరిధి లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్ హెచ్చరించారు.రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబకపల్లి,కర్నాపాపాయ్యపల్లి గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు ఆయన సమక్షంలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.?ఈ సందర్భంగా సీఐ శాంతిలాల్ మాట్లాడుతూ గతంలో నేర చరిత్ర ఉన్న వ్యక్తులు తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుని సాధారణ పౌరుల్లా జీవించాలని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని,వారిపై పీడీ యాక్ట్తో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా కొనసాగుతుందని,ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా నత్పవర్తనతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా అవకతవకలపై సమగ్ర విచారణ జరిపాలి...

- అన్నమయ్య డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ డిమాండ్

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణుల నిరసన

రాయచోటి , కదిలించే వార్త సెప్టెంబర్ 28 :

ఓటర్ల జాబితా అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని అన్నమయ్య డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో (సర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పార్టీ నాయకులతో కలసి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం ప్రజా పిర్యాదుల వేదికలో వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 13 కోట్ల ఓటర్లకు సంబంధించి అక్రమాలు జరిగాయని ఆరోపించారు.ఇందుకు బాధ్యులైన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో జరిగినట్లు వస్తున్న ఆరోపణలు,అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని,జ్ఞానేశ్వర్ కుమార్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు.పీలేరు నియోజకవర్గం ఇంచార్జి బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి





నప్పటి నుంచి నేటి వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ పరిదిలో ఓట్లు చోరీ ఎప్పుడు జరగలేదని విమర్శించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో 140 కోట్ల మంది ప్రజల పక్షాన పనిచేయాల్సిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష వివాదాస్పద నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా తయారీలో చేర్పులు, మార్పులు, తొలగింపులు,సవరణల్లో జరుగుతున్న వరిణామాలే నిదర్శనమని గుర్తుచేశారు.గడిచిన 10 నెలల కాలంలో 14 పర్యాయాలు త్రిసభ్య కమిటీలోని ఇద్దరు ప్రతినిధులు రాత పూర్వకంగా అభ్యంతరాలను వ్యక్తం చేసిన వాటిని కూడా పక్కన పెట్టడం ఎన్నికల ఓటర్ల జాబితాలో అవకతవకలకు నిదర్శనమని గుర్తుచేశారు.ఇందుకు ప్రధాన ఎన్నికల కమీషనర్ బాధ్యత వహిస్తూ వైదొలగాలని డిమాండ్ చేశారు.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి ఆనంద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ పరిధిలో అన్ని రాష్ట్రాలలో నూ ఓట్ల చోరీ జరిగిందని విమర్శించారు.దీనివల్లే ఎన్డీఏ అధికారం లో కొనసాగుతొందని పేర్కొన్నారు.రానున్న 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలొకి రావడం తద్యమని,అప్పుడు అన్ని విషయాలు బయటకి వస్తాయన్నారు.దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా,ఏపీ సీసీ కిసాన్ ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీరుద్దీన్,డీసీసీ మహిళా అధ్యక్షురాలు మల్లిక,నాయకులు సయ్యద్ బాషా,రెడ్డి బాషా,ఇస్మాయిల్,నియోజకవర్గ మైనారిటీ నాయకులు సమీర్,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రవి,రాయచోటి ఇంచార్జ్ అమీర్ బాషాతోపాటు వలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 28

లక్కిరెడ్డిపల్లి మండలంలోని చింతకుంట వాండ్ల పల్లె సమీపంలో సబ్ స్టేషన్ పక్కన వందల ఏళ్ల నుండి ఉన్న స్మశాన వాటికను భూమిని కొంతమంది ఆక్రమించుకుని స్వాధీనం చేసుకున్నారంటూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట చింతకుంట వాండ్లపల్లె గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. 150 ఏళ్ల పైబడి ఉన్న స్మశాన వాటిక భూమిని కొంతమంది వ్యక్తులు తమకు పట్టా ఇచ్చారంటూ దర్జాగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తమ గ్రామంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి ఎక్కడ సెంటు స్థలం లేదని వారు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన చేపట్టారు. అనంతరం తాసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. స్మశాన వాటిక ఆక్రమణకు గురి కాకుండా చూడాలని తాసిల్దార్ కు వారు విన్నవించుకున్నారు. రెవెన్యూ సిబ్బందితో స్మశాన వాటిక భూమిని పరిశీలించి గ్రామస్థులకు న్యాయం చేస్తామని తాసిల్దార్ చెప్పడంతో అక్కడి నుండి గ్రామస్తులు వెనదురికి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మహిళలు చింతకుంట వాండ్లపల్లె ప్రజలు పాల్గొన్నారు.



చింతకుంటవాండ్ల పల్లె వద్ద స్మశాన వాటికను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు.

మహిళ మృతిపై అనుమానాలు

-కట్టుకున్న వాడే కడతేర్చాడంటూ అనుమానం

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 28:

పులివెందుల పట్టణంలో చోటుచేసుకున్న మహిళ మృతిపై పలు అనుమానాలు వైద్యేత్తుతుండగా కట్టుకున్న వాడే కడతేర్చారు అంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు, లింగాల మండలం తాతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రవిశంకర్రెడ్డితో పదేళ్ల క్రితం వివాహం కాగా వివాహమైనప్పటి నుంచి వారికి సంతానం లేకపోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని,ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఈశ్వరమ్మ ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. ఘటన జరిగిన సమయంలో భర్త రవిశంకర్రెడ్డి కూడా ఇంట్లోనే ఉన్నట్లు సమాచారం. అయితే ఈశ్వరమ్మ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భర్తే ఆమెను హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన అనంతరం భర్త రవిశంకర్రెడ్డి పరారీలో ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సుభహాన్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభహాన్ తెలిపారు.



పింఛన్ల చెల్లింపులో గందరగోళం తగదు

-2 భాగాలుగా చెల్లించే విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

-పాత విధానంలోనే ఒకేసారి అందించాలి

-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 28



ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రెండు భాగాలుగా చెల్లించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. పింఛన్ ప్రభుత్వం అందించే భిక్ష కాదని.. అది లబ్ధిదారుల సామాజిక భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన హక్కు అని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఈ నెల 22న జారీ చేసిన మెమో ద్వారా ఎన్ఎస్ఏపీ కింద కేంద్ర ప్రభుత్వ వాటాను డీబీటీ ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేసి, మిగిలిన రాష్ట్ర ప్రభుత్వ వాటాను నగదు రూపంలో ఇంటివద్ద అందించే విధానానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. పింఛన్ మొత్తం తగ్గించడం లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. రెండు భాగాలుగా, రెండు పద్ధతుల్లో చెల్లించడం వల్ల వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఒంటరిగా జీవించే వృద్ధులు, వితంతువులు, తీవ్ర వైకల్యంతో దివ్యాంగులు గా ఉన్న లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లో జమయ్యే మొత్తాన్ని తెలుసుకోవడం, నగదు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర వాటాల పేరుతో పింఛన్ను విభజించి వేర్వేరు పద్ధతుల్లో చెల్లించడం వల్ల లబ్ధిదారులకు అదనపు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పింఛన్ మొత్తాన్ని ఒకేసారి, సరళంగా, పారదర్శకంగా లబ్ధిదారులకు అందించే పాత విధానాన్నే కొనసాగించాలని చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు.

కాలువల్లో చెత్త వద్దు.. వ్యాధులకు దారి ఇవ్వద్దు!





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబరు 28

పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీవో రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో 'స్వచ్ఛతా హీ సేవా', 'బిన్ బ్యాగ్' విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను స్వచ్ఛ రథానికి అందించి, వినియోగానికి ఉపయోగపడే వస్తువులను తీసుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై, మురుగు కాలువల్లో వేయకుండా బాధ్యతగా నడుచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సోమిరెడ్డిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ స్వచ్ఛతా హీ సేవా, బిన్ బ్యాగ్ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, మండల పరిషత్ పరిపాలనాధికారి నరసయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఈవోపీఆర్డీలు /సర్పంచ్లు /కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులరెడ్డి, రామసుబ్బయ్యలతో పాటు మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గండి ఆలయంలో కొబ్బరికాయల అంగడి హక్కులకు నేడు వేలం

-రూ.10 లక్షల ధరావత్తు.. ఉదయం 11 గంటలకు టెండర్, బహిరంగ వేలం

గండి సెప్టెంబరు 28 (కదిలించే వార్త):



ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన ఆవరణంలో కొబ్బరికాయల అంగడి ఏర్పాటు చేసుకుని విక్రయించుకునే హక్కుల కోసం మంగళవారం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. 2026 నవంబరు 1 నుంచి 2027 అక్టోబరు 31 వరకు ఏడాది కాలానికి హక్కులు కల్పించేందుకు ఇ-టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నారు.ఈ నెల 29న మంగళవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో దేవస్థాన కార్యాలయంలో వేలం ప్రక్రియ జరుగుతుందని అధికారులు వెల్లడించారు. టెండరుదారులు రూ.10 లక్షల డి.డీ. లేదా నగదును ధరావత్తు సొమ్ముగా చెల్లించాలి. టెండర్లను ఉదయం 10.30 గంటలలోపు టెండర్ బాక్సుల్లో వేయాల్సి ఉంటుంది.టెండరు షెడ్యూల్ కోసం రూ.3,000 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలంలో హెచ్చుపాట పాడిన వ్యక్తి వేలం ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తంలో ధరావత్తుతో కలిపి సగభాగం చెల్లించాలి. మిగిలిన సగం మొత్తాన్ని మంజూరు ఉత్తర్వులు వచ్చిన వెంటనే లేదా 2027 జనవరి 31లోపు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. టెండర్కు సంబంధించిన పూర్తి వివరాలను apeprocurement.gov.in, tender.apeprocurement.gov.in వెబ్సైట్లలో పరిశీలించవచ్చని ఆలయ అధికారులు తెలిపారు.

ఎస్జీఎఫ్ఐ యోగా పోటీల్లో ఆర్కే వ్యాలీ విద్యార్థుల సత్తా

-12 మందిలో 11 మందికి ప్రథమ స్థానాలు.. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత





వేంపల్లె సెప్టెంబరు 28 (కదిలించే వార్త):

ఎస్జీఎఫ్ఐ అండర్--19 జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ విద్యార్థులు ప్రతిభ చాటారు. కడపలోని హెవెన్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెప్టెంబరు 27న నిర్వహించిన బాలబాలికల అండర్--19 యోగా పోటీల్లో ఆర్కే వ్యాలీ తరఫున 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు.వారిలో 11 మంది ప్రథమ స్థానాలు, ఒక విద్యార్థి ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ స్థానాలు సాధించిన 11 మంది విద్యార్థులు ఎస్జీఎఫ్ఐ అండర్--19 రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. ఒకే సంస్థకు చెందిన 12 మంది విద్యార్థుల్లో 11 మంది ప్రథమ స్థానాలు సాధించడం విశేషంగా నిలిచింది.విద్యార్థులకు క్రమం తప్పకుండా శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా ట్రైనర్లు శ్రీ అశోక్, శ్రీమతి శ్రీదేవి కృషిని ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవికుమార్, డీన్ డి.రమేష్, ఫైనాన్స్ ఆఫీసర్ జి.రమేష్, డీఎస్డబ్ల్యూ వెంకటేష్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

జాబ్ మేళా తో 68 మందికి ఉద్యోగ అవకాశాలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 28:



పులివెందుల పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి,ఉపాధి,శిక్షణ శాఖ (ఏపీ స్కిల్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో సోమవారం పలు ప్రముఖ కంపెనీలతో కూడిన మెగా జాబ్ మేళా నిర్వహించారు.ఈ జాబ్ మేళాలో ఎలక్ట్రాన్, పంజాబ్ నేషనల్ బ్యాంక్,టాటా ఎలక్ట్రానిక్స్,శ్రీరామ్ చిట్స్, దీక్షన్,ఎల్.ఐ.సి,పుష్కల్ అగ్రోటెక్,అభినవ విజ్ఞాన కేంద్రం,కియ ఇండియా ఫైనాన్స్, యంగ్ ఇండియా తదితర 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి పులివెందుల పరిసర ప్రాంతాల నుంచి సుమారు 150 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు.వారిలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 68 మందిని అర్హులుగా ఎంపిక చేసి,ఆయా కంపెనీల ప్రతినిధులు అక్కడికక్కడే ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎ.నారాయణ రెడ్డి, డైరెక్టర్లు పి.వెంకట సుబ్బారెడ్డి,ఎ.నీరజ,ప్రిన్సిపాల్ జి.మునిశేఖరయ్య,నరేష్ కుమార్,శ్రీకాంత్ తదితర అధ్యాపక బృందం,సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

-23 ఏళ్ల పిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం.. యువతకు ఆయన త్యాగం స్ఫూర్తిదాయకం: తులసి రెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 28 (కదిలించే వార్త):

దేహం కంటే దేశమే మిన్న అని భావించి, భారతమాత విముక్తి కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ" అన్న భావంతో ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు భగత్ సింగ్ పోరాడారని తెలిపారు. కేవలం 23 ఏళ్ల పిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కి అమరుడయ్యారని పేర్కొన్నారు.భగత్ సింగ్ స్వాతంత్ర్య





సమరయోధుల్లో అగ్రగణ్యుడని, ప్రభావవంతమైన విప్లవకారుడని అన్నారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదంతో యువతలో విప్లవ స్ఫూర్తిని రగిలించారని తెలిపారు. దేశం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని తులసి రెడ్డి ఆకాంక్షించారు.కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ జిల్లాల బిజెపి కిసాన్ మోర్చా సమావేశాలు



సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 28

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెరుకూరి కుమారస్వామి అధ్యక్షతన సోమవారం కడప పట్టణంలో రాయలసీమ కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రతి గ్రామమునందు విలేజ్ కమిటీ రైతులు రైతు కూలీలతో కమిటీలు ఏర్పాటు చేసి వారి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక విషయాలు తెలియజేశారు. కడప జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ రెడ్డి గారు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రాబోయే రబీ కాలానికి రైతులకు మినుములు, బుడ్డ శనిగా వగైరా విత్తనాలు వాటికి విత్తన శుద్ధి మందులు పూర్తి సబ్సిడీ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు జిల్లాల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, సోషల్ మీడియా ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా భగ్నం..11 ఎర్రచందనం దుంగలు, హోండా సిటీ కారు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం -- ఇద్దరు అరెస్ట్..!!



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 28

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు ఎర్రచందనం అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు వీరబల్లి మండలం సీతంపేట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు తమిళ కూలీలను సుండుపల్లి సి.ఐ సురేష్ రెడ్డి, వీరబల్లి ఎస్.ఐ సుస్మిత ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 11 ఎర్రచందనం దుంగలు, ఒక హోండా సిటీ కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా, అటవీ సంపద అక్రమ తరలింపునకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు, ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఎర్ర చందనం అక్రమ రవాణా కు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసి దుంగలను స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది ని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రత్యేకంగా ం.

లొంబాడా రఫీ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం.. మంత్రి మండిపల్లి



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 28

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న లొంబాడా రఫీ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రఫీ మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆర్‌కే వ్యాలీలో 'గేట్, జామ్--2027'పై అవగాహన సదస్సు





వేంపల్లె సెప్టెంబరు 28 (కదిలించే వార్త):

జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన గేట్ , జాం --2027 ద్వారా లభించే ఉన్నత విద్య, పరిశోధన, ఉద్యోగ అవకాశాలపై ఆర్‌కే వ్యాలీ ఏపీ క్యాంపస్‌లో సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షల సెల్ (హెచ్ ఈ సి) ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఈ 1 నుండి ఈ 4 వరకు వివిధ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు ప్రత్యక్షంగా, 500 మందికి పైగా ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్, మాజీ గేట్ ఛైర్మన్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ రాయల వంటి ప్రముఖ నిపుణుల సూచనలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలపై పూర్తి అవగాహన పెంచుకుని, భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ సురేష్ కుమార్ రాయల మాట్లాడుతూ.. గేట్ , జాం పరీక్షల ప్రాధాన్యతను వివరిస్తూ, వీటి ద్వారా దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల్లో పీజీ, పరిశోధన అవకాశాలతో పాటు ఉత్తమ ఫెలోషిప్‌లు, కెరీర్ అవకాశాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించి, సమయపాలన, నిరంతర సాధన, విశ్లేషణాత్మక సమర్థతను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారి డా. పెనుగొండ రవికుమార్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్, డీన్ సెంట్రల్ ఆర్‌అండ్‌డీ డా. బి. కొండారెడ్డి, హెచ్ ఈ సి సెల్ కోఆర్డినేటర్ డా. ఎం. భాస్కరయ్య,ఈ సి ఈ ఫ్యాకల్టీ మదన్ మోహన్, వలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

కడప, సెప్టెంబర్ 28:కదిలించే వార్త

కడప పట్టణంలోని ఇందిరానగర్‌లో త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కడప కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా త్రైతారాధన ప్రత్యేకత, దైవజ్ఞానం ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగంలోని శ్లోకాల ఆధారంగా క్షర పురుషుడు, అక్షర పురుషుడు, పురుషోత్తముడు అనే త్రైత సిద్ధాంత భావనను వివరించారు. బ్రహ్మయోగం, కర్మయోగం, భక్తియోగం ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక--ప్రబోధ సేవా సమితి కడప కమిటీ అధ్యక్షుడు నవనీశ్వర్‌రెడ్డితో పాటు యల్లారెడ్డి, సదానందుడు, వెంకటరమణ, రామనాథం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ నిరసన

-కడప డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి

విజయవాడ, సెప్టెంబర్ 28: కదిలించే వార్త

ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఏపీసీసీ ఆధ్వర్యంలో విజయవాడలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పాల్గొన్నారు. సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పూర్తి పారదర్శకత పాటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, ప్రొద్దుటూరు అసెంబ్లీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాష, జిల్లా మహిళా అధ్యక్షురాలు శుభాన్ బి, జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, కడప జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



27 మంది దళితుల హత్యలపై సమగ్ర విచారణ జరిపాలి

-బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగిలి గుర్రప్ప

కడప, సెప్టెంబర్ 28: కదిలించే వార్త

రాష్ట్రంలో జరిగిన 27 మంది దళితుల హత్యలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా అధ్యక్షులు నగిలి గుర్రప్ప డిమాండ్ చేశారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపు మేరకు కడప కలెక్టరేట్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. దళితుల హత్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఓవయ్య, పార్లమెంట్ ఇన్‌చార్జులు డీఎస్ జయరాం, రమణతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు.



భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటాం

-ఏఐఎస్బి జాతీయ కన్వీనర్ జయ వర్ధన్

కడప, సెప్టెంబర్ 28: కదిలించే వార్త

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు పోరాటాలు కొనసాగిస్తామని ఏఐఎస్బి జాతీయ కన్వీనర్ జయవర్ధన్, రాష్ట్ర అధ్యక్షుడు నగిలి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.భగత్ సింగ్ జయంతి సందర్భంగా కడపలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగత్ సింగ్ సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, సామాజిక న్యాయం కోసం పోరాడిన యువ విప్లవకారుడని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రజాస్వామ్య వద్ధతుల్లో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు అఖిల్, చైతు, తేజ, అంజి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 28

సుండుపల్లి మండలంలోని జీకే రాచపల్లి హాస్టల్ సమీపంలో ఈ నెల 23న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిజ్వాన్ (22) సోమవారం చెన్నైలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో అతడి స్వగ్రామమైన జీకే రాచపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ నెల 23వ తేదీ రాత్రి రిజ్వాన్ ద్విచక్ర వాహనంపై సుండుపల్లికి వస్తుండగా, జీకే రాచపల్లి హాస్టల్ సమీపంలో డీజే వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, క్షతగాత్రుడిని రాయచోటి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తొలుత తిరుపతికి, అక్కడ రెండు రోజుల చికిత్స అనంతరం వేలూరు మీదుగా చెన్నైలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.



జగ్గంపేట మెయిన్ సెంటర్‌లో మురుగునీరు

-దుర్గంధంతో ప్రజల అవస్థలు

-అధికారులకు, పాలకులకు కళ్ళు కనిపించడం లేదా?

-నాలుగు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఇదే ప్రదేశంలో కూర్చుంటా

-పాటంశెట్టి సూర్యచంద్ర

జగ్గంపేట సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):

జగ్గంపేట పట్టణంలోని ప్రధాన కూడలిలో మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి దుర్గంధభరితంగా మారినా సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర మండిపడ్డారు.జగ్గంపేటకు నిత్యం వేలాది మంది ప్రజలు వచ్చిపోయే మెయిన్ సెంటర్‌లోనే మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి, దుర్వాసన వెదజల్లుతున్న పరిస్థితి నెలకొంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతుంటే అధికారులు, పాలకులకు ఈ సమస్య కనిపించడం లేదా? ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యమా? అని సూర్యచంద్ర నిలదీశారు.వీడియోలో కనిపిస్తున్న పరిస్థితిని చూస్తే జగ్గంపేట ప్రధాన కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అన్నారు. మురుగునీరు నిలిచిపోవడానికి కారణమైన డ్రైనేజీ సమస్యను గుర్తించి నీటిని తొలగించడమే కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

-నాలుగు రోజుల గడువు





"జగ్గంపేట మెయిన్ సెంటర్‌లో ప్రజలు ఇంత ఇబ్బంది వడుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నాలుగు రోజుల్లో ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించాలి. నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ఇదే ప్రదేశంలో కూర్చుని ప్రజల తరఫున నిరసన చేపడతాను." అని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు

లంభోదర యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన







జగ్గంపేట సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):

జగ్గంపేట లోని పద్మానగర్ శ్రీ ప్రజ్ఞ స్కూల్ సమీపంలో లంభోధర యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వార్షికోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు, దాతలు సహకారంతో గత 14 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలును అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, అనంతరం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ అన్నవితరణ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా మండపంలోని విగ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అందరూ స్వామి వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలుతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్వామి, వంశీ, నాని, సాయి కిశోర్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో చిన్నారుల భవిష్యత్తుకు బాట–ఎమ్మెల్యే సత్యప్రభ

-ఏలేశ్వరంలో ఘనంగా జాతీయ పోషణ మాసోత్సవం

-మన అంగన్వాడీ--మన బాధ్యత

-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ, సుంకర పావని,

బిక్కిన విశ్వేశ్వరరావు, మేడిశెట్టి బాబి

ఏలేశ్వరం,సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవం, 'మన అంగన్వాడీ--మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుంకర పావని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి హాజరయ్యారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఇతర పోషకాహార పదార్థాల ప్రదర్శనను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, ప్రతిభా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలింతలకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా సీమంతం నిర్వహించారు. చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను శాలువా, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, బాలల ఎదుగుదలపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలతో పోషకాహార వంటకాల తయారీపై ప్రదర్శనలు, పోషణ మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రమణయ్యపేట అంగన్వాడీ కేంద్రానికి చెందిన చిన్నారుల ప్రతిభను అభినందించి ఆశీర్వదించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బందిని అభినందించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు అంగన్వాడీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషణ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా సుపోషిత భారత్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మన అంగన్వాడీ--మన బాధ్యత' అనే సందేశంతో ప్రతి కుటుంబం, తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాయి అపర్ణ, ఏలేశ్వరం రూరల్ మండల, టౌన్ టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మూది నారాయణస్వామి, లింగంవర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, నీరుకొండ సత్యనారాయణ, పసల సూరిబాబు, బస్సా మహాలక్ష్మీ ప్రసాద్, మైరాల కనకారావు, బుద్ధ సూర్యప్రకాశ్, సింగిలిదేవి సత్తిరాజు, దొంతంశెట్టి లజ, గట్టెం వెంకటరమణ, సత్యంశెట్టి సీతబాబు, పలివెల వెంకటేష్, పలివెల శ్రీనివాస్, అవసరాల సూర్యప్రకాశ్ రావు, కొప్పుల బాబ్జి, సుంకర సత్యనారాయణ, మాగాపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు, జగ్గంపేట నీడీపీఓలు టిడీఆర్ పద్మావతి, ఎం పూర్ణిమ, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సూర్యకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కిర్లంపూడిలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

-అక్టోబర్ 5న మాప్‌అప్ డే..ఆల్బెండజోల్ మాత్రలు వంపిణీ

కిర్లంపూడి,సెప్టెంబర్ 28 (కదిలించే వార్త) :

తుఫాను కారణంగా వాయిదా పడిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం కిర్లంపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గౌతు వెంకయ్యనాయుడు (చిన్నా) విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరూ 400 మి.గ్రా. ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడి పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. సోమవారం మాత్రలు తీసుకోలేని విద్యార్థులకు అక్టోబర్ 5న నిర్వహించే మాప్‌అప్ డేలో మాత్రలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, తూము శ్రీరామ్, పాఠశాల ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





గుర్రప్పాలెంలో అన్నసమారాధన కార్యక్రమం







-30వ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్నసమారాధన

జగ్గంపేట,సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):

జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో ఉమా చంద్రశేఖర స్వామి ఆలయ సమీపంలో గత 30 సంవత్సరాలు నుండి వినాయక చవితి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వినాయక చవితి 30 వ వార్షికోత్సవంలో భాగంగా కొన్ని వేలమందికి భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గత 30 సంవత్సరాల గా నందీశ్వరుడు దగ్గర ఉన్నటువంటి వినాయక కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ వినాయక కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుర్రప్పాలెం, జగ్గంపేట పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నసమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.అన్నసమారాధన కు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వినాయక కమిటీ జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అన్నసమారాధనకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇర్రిపాకను ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా మార్చేందుకు మాస్టర్ ప్లాన్





-టీటీడీ నిధులతో 5 ఆలయాల నిర్మాణం

-తంటికొండకు 6 కోట్లు నిధులు

-రంగంలోకి దిగిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు

-కీలక సూచనలు ఇచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట సెప్టెంబర్ 28 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మాణం జరుగుతున్న అష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణ ఆలయం, అయోధ్య రామ మందిరాన్ని పోలిన బాల రాముడి ఆలయం పనులను వేగవంతం చేసేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి దేవాదాయ శాఖ అధికారులు డి.ఎల్.వి. రమేష్ బాబు (డిప్యూటీ కమిషనర్), తోట దుర్గేష్ కుమార్ (సూపరింటెండింగ్ ఇంజనీర్), ఎన్. ఉదయ్ భాస్కర్ కుమార్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ – స్థపతి), పి. సతీష్ (డిప్యూటీ స్థపతి), బల్లా శివ కుమార్ (అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్.ఆర్.డి), చల్లా ఉదయ బాబు నాయుడు, గండేపల్లి గ్రూప్ టెంపుల్స్, తంటికొండ దేవస్థానం ఈవో, తిరుమల నుంచి శిల్పులు వచ్చి ఆలయాల నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి, నిర్మాణ ప్రణాళికపై కూలంకుషంగా చర్చించారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు.అనంతరం శివ కేశవుల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణి అధ్యక్షతన బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధికి సంబంధించి మూడు కీలక తీర్మానాలు చేశారు. 1. ఆలయ అభివృద్ధి కమిటీ రిజిస్ట్రేషన్ 2. ప్రతి నెల శ్రవణా నక్షత్రం సందర్భంగా భక్తుల చేతుల మీదుగా వెంకటేశ్వర స్వామికి అభిషేకం నిర్వహణ 3. నిర్మాణంలో ఉన్న ఆలయాలతో పాటు తలపెట్టిన మహా యజ్ఞం, కోటిలింగాలతో కోటిలింగేశ్వరుడి నిర్మాణంలో భక్తులందరూ భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించడం ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఇర్రిపాకలో 5 ఆలయాలకు నిధులు మంజూరు అయ్యాయని, అందులో అష్టలక్ష్మీ, బాల రాముడి ఆలయాలకు ఇప్పటికే శంకుస్థాపన జరిగిందని తెలిపారు. వాయు ప్రతిష్ట చేసిన శివ కేశవుల ఆలయాలతో పాటు గ్రామంలోని గణపతి ఆలయానికి కూడా నిధులు రానున్నాయని, అలాగే తంటికొండ దేవస్థానానికి 6 కోట్ల రూపాయల శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ సమర్థవంతమైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు టీటీడీ బోర్డు సభ్యుడిగా వెంకటేశ్వర స్వామి అవకాశం కల్పించడం వల్లనే ఈ ప్రాంతంలో ఆలయాలు ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, పురాతన ఆలయాలకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారని, ఇర్రిపాకను ఒక ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, కుంచెతాతాజీ, బదిరెడ్డి అచ్చన్న దొర, సత్తి సదాశివరెడ్డి, మలిరెడ్డి వెంకట శ్రీధర్, వై గోవిందు నాయుడు, బోదిరెడ్ల సుబ్బారావు ఇర్రిపాక శివకేశవుల క్షేత్రం అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

-వాహనదారులకు సుందుపల్లె ఎస్ఐ మహేష్ హెచ్చరిక

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 28



రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సుందుపల్లె ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం సాయంత్రం మండల పరిధిలో పోలీసు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాల ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ వినియోగాన్ని పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం సాగించాలని ఎస్ఐ కోరారు.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దీపక్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన అప్సర్ ఖాన్

కడప సెప్టెంబర్ 28 కదిలించే వార్త



కడప జిల్లా వర్యటనకు విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల అబ్జర్వర్, మాజీ శాసనమండలి సభ్యులు దీపక్ రెడ్డి ని కడప జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ని కడప టిడిపి మైనార్టీ నాయకులు అప్సర్ ఖాన్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నూరు అక్బర్ పాల్గొన్నారు.

గండేపల్లి మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గా వి. కృష్ణారావు

గండేపల్లి సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):



గండేపల్లి మండల పరిషత్ "స్పెషల్ ఆఫీసర్" గా. వి.కృష్ణారావు ,(డివ్యూటీ డైరెక్టర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్, కాకినాడ) బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

రామచంద్రపురంలో అన్నసమారాధన కార్యక్రమం

-వినాయకుడిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలవల్లి రమేష్





కిర్లంపూడి సెప్టెంబర్ 28 (కదిలించే వార్త):


జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మండపంలో కొలువుదీరిన విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి ఆశీస్సులు తీసుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామం సర్పంచ్ తుమ్మలవల్లి సాయి గుణశేఖర్,మాదారపు వీరబాబు, గుంటముక్కలా చిన్న,గంధం సత్తిబాబు, బండారు దినేష్,కొలమూరు బుజ్జి, పబ్బిరెడ్డి మణికంఠ,గంధం వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవల వైద్య సేవలను పరిశీలించిన హరీష్ బాబు.

-ప్రజలకు అందుతున్న వైద్యంపై ఆరా.. ప్రతి విభాగాన్ని పరిశీలించిన హరీష్ బాబు

-అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవలపై హరీష్ బాబు ఆరా...

-వైద్య సేవలు ఎలా ఉన్నాయి? ప్రజలను అడిగి తెలుసుకున్న హరీష్ బాబు



ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 28:--

ధర్మవరం పట్టణ ప్రజలకు అందుతున్న ప్రాథమిక వైద్య సేవలు, ఆసుపత్రిలోని సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు సోమవారం ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యం కోసం వచ్చిన ప్రజలను నేరుగా అడిగి వారి అనుభవాలను తెలుసుకున్నారు. వైద్య సేవలు, మందుల లభ్యత, పరీక్షలు, ఇతర సౌకర్యాలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఆసుపత్రిలోని ఫార్మసీ డిస్పెన్సరీ, ల్యాబొరేటరీ, డ్రెస్సింగ్ మరియు అత్యవసర చికిత్స గది, ఓపీ రిజిస్ట్రేషన్ విభాగం, మైనర్ ఆపరేషన్ థియేటర్‌లను హరీష్ బాబు పరిశీలించారు. ఆయా విభాగాల్లో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు కల్పిస్తున్న ఏర్పాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్యం అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. అవసరమైన సౌకర్యాలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు చర్యలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

అమృత్-1 పథకం పనులకు మళ్లీ కదలిక...

-ఏళ్లుగా నిలిచిన అమృత్ పనులకు మంత్రి సత్యకుమార్‌తో మోక్షం

-నిలిచిపోయిన తాగునీటి పనులకు మళ్లీ కదలిక

-మంత్రి సత్యకుమార్ చొరవతో రూ.17 కోట్ల తాగునీటి పనులు పునఃప్రారంభం

-మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రూ.17 కోట్ల ఎల్ఎన్ఆర్ ట్యాంకుల పనులు పునఃప్రారంభం



ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 28:--

అమృత్-1 పథకం కింద ధర్మవరం పట్టణంలో చేపట్టిన తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మళ్లీ కదలిక వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో పునఃప్రారంభించారు. అమృత్-1 పథకం కింద సుమారు రూ.17 కోట్ల వ్యయంతో ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట వంప్‌హౌస్, సిద్ధయ్యగుట్ట, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో ఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా పైప్‌లైన్ పనులను చేపట్టారు. అయితే వివిధ కారణాలతో ఈ పనులు కొంతకాలంగా నిలిచిపోయాయి. పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో సమీక్షించి, నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా చొరవ తీసుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సోమవారం మున్సిపల్ డి.ఈ. వీరేష్‌తో కలిసి ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట వంప్‌హౌస్ వద్ద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్ఎన్ఆర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు సంబంధిత పైప్‌లైన్ పనులను సమన్వయంతో చేపట్టి, నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఈ సందర్భంగా హరీష్ బాబు తెలిపారు. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా తిరిగి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని పేర్కొన్నారు.

ప్రజాకవి గుర్రం జాషువా గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు

-అనంతపురం నగరంలో గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

ప్రజాకవి, మహనీయుడు గుర్రం జాషువా గారి జయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని ఆయన విగ్రహానికి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు గుర్రం జాషువా విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక చైతన్యం, మానవతా విలువలను తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన గుర్రం జాషువా సాహిత్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జాషువా రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచాయని, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాజంలో సమానత్వం కోసం ఆయన కలం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ప్రజాకవి గుర్రం జాషువా కి ఘన నివాళులు అర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

-అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

-'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 337 అర్జీలు స్వీకరణ



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28:

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 337 అర్జీలు రాగా, వాటిపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఎస్‌డిసి విజయ కుమారి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి 62 డివిజన్లకు సంబంధించిన 245 పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రచురణ



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనంతపురం నగరపాలక సంస్థకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా 62 డివిజన్లకు సంబంధించిన 245 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ఈరోజు సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ అడిషనల్ ఎలక్షన్ అథారిటీ మరియు కమిషనర్ జశ్వంత రావు అధికారికంగా పబ్లికేషన్ చేశారు . ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి ఓంకార్, మెప్మా టిపిఆర్ఓ నాగ సుబ్బరాయుడు మొదలగువారు హాజరు కావడం జరిగినది.

గత పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఏ ఒక్క పాఠశాలను పీట్టుంచుకోలేదు.ఎమ్మెల్యే అమిలినేని











-బీటీపీ పూర్తి చేసి నీళ్లు అందిస్తాం..

-గ్రూప్ వన్ ఉద్యోగి అని నమ్మి ఓట్లేసిన ప్రజలను పట్టించుకోని వ్యక్తి నాటి ఎంపీ..

-నేడు ఇంచార్జ్ పదవి ఉందని జరుగుతున్న అభివృద్ధిని చూసి బురద జల్లుతున్నారు..

-మంత్రిగా ఉన్న వ్యక్తి వారి కార్యక్రమాలకు కూడా డబ్బులు వసూలు చేసింది..

-ఉషా చరణ్ ఎన్నికలకు డబ్బు ఖర్చు చేసిన నాయకులను ఇంట్లో వేసి కొట్టించింది

-అమ్మవడి ఒకరికి ఇచ్చి మోసం చేసిన జగన్, కూటమి ప్రభుత్వం తల్లికివందనంతో ఎంతమంది చదువుతుంటే అందరికీ అందించిన ఘనత లోకేష్ ది

-వచ్చే రెండేళ్లలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడుపుతాం

-నారా లోకేష్ స్ఫూర్తితోనే విద్యార్థులకు ప్రేమతో కానుకగా సైకిళ్ల పంపిణీ

-500 మంది డిగ్రీ విద్యార్థులకు కూడా త్వరలో సైకిళ్లు అందిస్తాం

-విద్యాచక్రం ద్వారా ఒకే రోజు 1500 మంది విద్యార్థులకు పెద్ద ఎత్తున సైకిళ్లు పంపిణీ

-నియోజకవర్గ వ్యాప్తంగా 9వ, 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు 7300 సైకిళ్లు పంపిణీ

-ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, ఎస్సార్సీ ఎమ్డీ అమిలినేని యశ్వంత్, రాహుల్ ఆదిత్య, దేవినేని అవినాష్ చేతులమీదుగా సైకిళ్ల పంపిణీ

-ఎస్సార్సీ ట్రస్ట్ మరి సంస్థలో పనిచేస్తున్న 7000 మంది కష్టంతోనే నేడు 5కోట్ల రూపాయలతో సైకిళ్లు అందజేత

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

గత వైసీపీ ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క పాఠశాలను కూడా సందర్శించకుండా కనీస అవసరాలు గుర్తించకుండా, విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించకుండా కేవలం అక్రమ సంపాదన, అక్రమార్జనలకే ప్రాధాన్యత ఇచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, గ్రూప్ వన్ ఉద్యోగి అని నమ్మి ఓట్లేసిన ప్రజలను పట్టించుకోకపోగా, ఎంపీగా ఉండి మంత్రికి బయపడి కనీసం నియోజకవర్గంలో పర్యటించలేదని, చివరికి ఫ్లెక్సీలో ఫోటో కూడా వేయించుకోలేని స్థాయికి చేరుకున్నారని, ఇప్పుడు ఇంచార్జ్ పదవి ఉందని అభివృద్ధి చేస్తున్న తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన మురుగు రోడ్లమీద పారేదని నేడు ఎక్కడికక్కడ డ్రైన్లు, సీసీ రహదారులు వేసి అభివృద్ధి చేస్తున్నామని, మరో రెండేళ్లలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం పట్టణం కరణం చిక్కప్ప క్రీడామైదానంలో అమిలినేని విద్యాచక్రం పథకం ద్వారా 9వ,10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రేమతో అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, ఎస్సార్సీ ఎమ్డీ అమిలినేని యశ్వంత్, ముత్తినేని రాహుల్ ఆదిత్య, దేవినేని అవినాష్ ముఖ్యఅతిథులుగా పాల్గొనగ కరణం చిక్కప్ప పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, నార్త్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీడీపీ నాయకుల సమక్షంలో సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు నేటికి వ్యవసాయం మీద అదారపడి జీవిస్తున్నారని, మాకు చేతనైనంత సహాయం చేయడం తెలుసు అని అదే పంథానే నేను కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కొనసాగిస్తున్నానని, దోచుకోవడానికో దాచుకోవడానికో రాలేదన్నారు..నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామంటే అందుకు ఎస్సార్సీ సంస్థ తోడుగా ఉండటమే అను









అందులో రాజగోపాల్, వెంకటేష్, మహీధర్ రెడ్డి వారితో పాటు యశ్వంత్, నవీన్, ధర్మతేజ, అవినాష్ నిత్యం నా వెనుక ఉండి నాకు సహకారం అందిస్తున్నారని ఇక్కడ చేపట్టే కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు డబ్బు సమకూర్చే ఎస్సార్సీ సీఎఫ్ ఓ షీమా కూడా ఇందులో మాకు తోడుగా ఉన్నారని అన్నారు..2019 ఎన్నికల్లో ఉషా శ్రీ చరణ్ కోసం డబ్బు ఖర్చు పెట్టిన అదే పార్టీ నాయకులను ఆమె ఇంట్లోనే చిత్తకోట్టించిందని అలాంటి సంస్కృతి తమది కాదని నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తు మరింత తీర్చిదిద్దెందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థుల ఇబ్బందులను గమనించి వారికి ప్రేమతో సైకిళ్లు అందిస్తున్నామన్నారు..గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా బీటీపీ ప్రాజెక్ట్ ఆలస్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాబ్ క్యాలెండర్ తో పాటు జలవనరుల ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తామో అని చెప్పే ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించారని అందులో మన బీటీపీ ప్రాజెక్టు 2028 మార్చి నాటికి పూర్తి చేసి నీటిని అందిస్తామని ప్రకటించారని వచ్చే నెల 2న మదనపల్లెలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో హార్టికల్చర్ పథకాలను ప్రారంభిస్తారని అందులో మన ప్రాంతానికి అవసరమైన నిధులు కూడా రాబోతున్నా యనిపే ర్కొన్నారు..ఎస్వీజీఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల విన్నపం మేరకు 500 మంది విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లు పంపిణీ చేస్తామని వేదిక మీద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ సభ్యులు ప్రకటించారు.o

యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే ఆర్డిటి ధ్యేయం

-గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణే లక్ష్యం --

-మచ్చా రామలింగారెడ్డి -- ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్

గుత్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 28

యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా వారిలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి మంచో ఫెర్రర్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో ప్రతి ఒక్కరూ యువ క్రికెటర్లు భాగస్వాములై ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో వర్ధమాన క్రికెట్ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, మద్దతు ఇవ్వడం ద్వారా గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించడమే ఆర్‌డిటి లక్ష్యమని, ఇందుకోసం వనరుల వినియోగం, నిరంతర సాధన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నామని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. గుత్తి పట్టణంలోని రైల్వే గ్రౌండ్ నందు ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం సోమవారం ఉదయం ప్రారంభమైందిఈ కార్యక్రమంలో మచ్చా రామలింగారెడ్డి



ప్రసంగిస్తూ, ఆర్‌డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ గురించి వివరించారు. ఆటగాళ్ల అభివృద్ధికి నిరంతర సాధన చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు; ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. తదుపరి దశల కోసం ఎంపికలు, మ్యాచ్‌లు, ఫిట్‌నెస్ శిక్షణ ద్వారా అభ్యర్థులను గుర్తిస్తామని ఆయన తెలిపారు. . ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న తల్లిదండ్రులకు మరియు పీఈటీఎస్‌లకు ఆయన



కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియలో సెలెక్టర్లు వెంకటేష్ విజయరాజు రఫీ నరేంద్ర డి. ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ్ గుత్తి క్రికెట్ కోచ్ మహేష్, సీనియర్ క్రికెటర్లు మహిళా క్రికెటర్లు పాల్గొన్నారు. ఎంపిక కమిటీ వర్షం తగ్గే వరకు వేచి చూసినప్పటికీ, వాతావరణం ప్రక్రియకు అంతరాయం కలిగించి, పిచ్ పరిస్థితులను దెబ్బతీసింది; ఫలితంగా, ఎంపికలు వాయిదా పడ్డాయి మరియు కొత్త తేదీని తగిన సమయంలో తెలియజేయడం జరుగుతుంది.

నకిలీ ST ధ్రువీకరణ పత్రాలు తయారు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

-3 రోజుల క్రితం ఎమ్మార్వో ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఆత్మకూరు పోలీసులు

-అధికార పార్టీ నాయకుల హస్తము ఉండటంతో చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్న ఆత్మకూరు పోలీసులు

-గిరిజనులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను శివకుమార్ నాయక్ GVSS రాష్ట్ర అధ్యక్షులు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాలో గత కొద్ది సంవత్సరాలుగా నివసిస్తున్న కంసాలి కులస్తుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని కంసలి కులస్తులు అయి ఉండి కూడా గిరిజనులు సర్టిఫికెట్ పొందడం ఏమాత్రం సమాజం అని అనంతపురంలోని విద్యుత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివకుమార్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు (+ఎూా) గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకమంది కంసాలి కులస్తులు తప్పుడు గిరిజన ఎూ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ఉద్యోగాలు సంపాదించడం జరిగింది ఈ విషయంపై గతంలో అనేక సార్లు ఫిర్యాదులు చేయడంతో రెవెన్యూ యంత్రాంగం మరియు కోర్టు వారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా వది సంవత్సరాల క్రితం అడ్డుకట్ట వేయడం జరిగింది కంసల్ వాళ్లు గిరిజన ఆచార వ్యవహారాలకు పూర్తిగా వ్యతిరేకం మా బంజారా జాతి పేరు చెప్పుకొని బ్రతకడానికి వారికి సిగ్గుగా లేదా అని అన్నారు మూడు రోజుల క్రితం కంసల (దీజ) కులానికి చెందిన వెంకట్రాముడు అనే వ్యక్తి గిరిజన కులానికి చెందినట్టు రెవెన్యూ అధికారుల సంతకాలు లేకుండా ఒక మీ సేవా కేంద్రం వ్యక్తితో మాట్లాడుకుని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని సంపాదించి తద్వారా గిరిజనులకు వచ్చే లబ్ధిని తనకు తన కుటుంబానికి సమకూర్చాలని చూసినట్లు సమాచారం ఈ విషయం తెలుసుకున్న సింగంపల్లి తండా గ్రామస్తులు గిరిజనకుల పెద్దలు పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ జరిపిన ఎమ్మార్వో గారు ఈ సంతకం తనది కాదని తెలిసి తక్షణం ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు తీసుకున్న ఆత్మకూరు పోలీసు వారు ఇప్పటివరకు కేసు కట్టుకుపోవడం వెనుక కొంతమంది అధికార పార్టీ నాయకుల హస్తం ఉన్నట్లు వారు



ఆరోపించారు.

అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రెస్‌మీట్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

తమ సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో శాంతియుత నిరసన తెలియజేసిన సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వ దమనకాండను ఖండించిన అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం కార్పొరేషన్ వరిధిలో డివిజన్ల విభజన..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల గుర్తింపు తీరు అసంబద్ధంగా జరిగిందని విమర్శించిన అనంత ప్రభుత్వ ఖజానాను టీడీపీ కార్యకర్తలకు కట్టబెట్టేందుకే ప్రభుత్వం ఇన్ఫ్లుయెన్సర్ పాలసీ తీసుకొచ్చిందని మండిపాటు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలన్న సమున్నత లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.35 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించడంతో పాటు వారికి సహాయకులుగా వాలంటీర్లను నియమించి ఐదేళ్ల పాటు ప్రజల వద్దకు పరిపాలన తీసుకెళ్లారు. గత ఎన్నికల ముందు వాలంటీర్లకు రూ.10 వేలు జీతం ఇస్తామంటూ చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే వాలంటీర్లను తొలగించారు రెండున్నరేళ్లుగా సచివాలయ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. అదనపు పనిభారం మోపి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనకు పిలుపునిస్తే అన్ని జిల్లాల్లోనూ ఉన్నతాధికారులు బెదిరించారు. అధికారుల బెదిరింపులను సైతం ఖాతరు చేయకుండా సచివాలయ ఉద్యోగులు కదం తొక్కారు. నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేసి తమను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌గా గుర్తించాలని కోరడం సచివాలయ ఉద్యోగులు చేసిన తప్పా సచివాలయ ఉద్యోగులకు నిర్దిష్టమైన ప్రమోషన్ విధానంతో పాటు జీవో నంబర్ 11ను రద్దు చేయాలి. జీవో నంబర్ 5 పై పునఃసమీక్ష చేయాలి. ప్రశాంతంగా నిరసన తెలుపున్న ఉద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ఏంటి? మహిళా ఉద్యోగులని కూడా చూడకుండా స్టేషన్లలో నిర్బంధిస్తారా? ఉద్యోగులతో ప్రభుత్వం వ్యవహరించిన తీరును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే బషీర్‌బాగ్‌లో విద్యుత్ చార్జీల ఉద్యమంపై ఉక్కుపాదం మోపారు. గుర్రాలతో తొక్కించి కాల్పులు జరిపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలియజేస్తే పాశవికంగా వ్యవహరిస్తారా? వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉద్యోగులకు మేం అండగా నిలిచాం. అధికారంలోకి రాగానే ఐఆర్ ప్రకటించారు. ఎప్పటికప్పుడు డీఏలు ఇచ్చాం. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేశాం. ఎన్నికల ముందు ఉద్యోగులకు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఈ రెండున్నరేళ్లుగా వాళ్లకు చేసిందేమీ లేదు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను కూడా నియమించలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలపై కూడా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. విజయవాడలో సచివాలయ ఉద్యోగులపై లాఠీచార్జ్ చేసిన వాళ్లపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. స్థానిక ఎన్నికలు వస్తున్నాయనే కొత్త పింఛన్లు అంటూ చంద్రబాబు డ్రామాకు తెరలేపారు. రెండున్నరేళ్లయినా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. ఆడబిడ్డ నిధి అందించలేదు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు బయటపడితే టీడీపీకి చెందిన వాళ్లను ఉసిగొల్పి దాడులకు పాల్పడుతున్నారు. అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల విభజనతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సంబంధించి గుర్తింపు ప్రక్రియ అసంబద్ధంగా జరిగింది. 50 డివిజన్లను 62 డివిజన్లుగా మారిస్తే జనాభాకు అనుగుణంగా డివిజన్ల విభజన చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో అలా జరగలేదు. డివిజన్ల విభజన పరిపాలన పరంగా ఉంటుందని



అందరూ భావించారు. కానీ అధికార పార్టీ నేతలు తమకు అనుకూలంగా చేసుకున్నారు. కొన్ని డివిజన్లలో 2 వేల ఓట్లు ఉంటే కొన్ని డివిజన్లలో 5 వేలు ఉండడం ఏంటి? అధికార పార్టీకి కావాల్సినట్లు.. నాయకులకు అనుకూలంగా ఉండేలా డివిజన్లు విభజిస్తారా? బీసీలు లేని చోట బీసీలు ఎక్కువగా ఉన్నారని.. బీసీలు ఉన్న చోట్ల తక్కువగా ఉన్నారని జాబితా రూపొందిస్తే ఎలా? జిల్లా ఎన్నికల అధికారి, అనంతపురం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని డివిజన్ల విభజన, కులాల గుర్తింపు నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలి. మరోసారి క్రాస్ చెక్ చేయండి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టడం కోసమే ఇన్ఫ్లుయెన్సర్ పాలసీ తెచ్చారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను, ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడితే ఇదే ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. కానీ ఈ రోజు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొంటాం. కూటమి పార్టీలకు వ్యతిరేకంగా ప్రజాతీర్పు ఉంటుంది.

శ్రీ సత్యసాయి జిల్లాలో సంక్షేమం, అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

-అధికారులకు కీలక ఆదేశాలు





పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,28:

సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అజెండా ప్రకారం వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు మంచినీటి సరఫరా: జిల్లాలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా తాగునీటి సరఫరా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవా ప్రచారం: స్వచ్ఛతా హి సేవా ప్రచార కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత మరియు పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలన్నారు. ప్రతికూల వార్తలు: పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై స్థానిక అధికారులు తక్షణమే స్పందించి సరైన వివరణ మరియు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమీకృత ఉద్యానవన అభివృద్ధి ప్రాజెక్టు (రాయలసీమ హార్టికల్చర్ హబ్): ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికలు: ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం సూర్య ఘర్ : సోలార్ విద్యుత్ పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. గృహనిర్మాణ పథకం: పేదల గృహనిర్మాణ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పింఛన్లు: అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ సజావుగా జరగాలని సూచించారు. ౨4 సేవలు: స్థానిక పాలన మరియు సేవలను మరింత వేగవంతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి అధికారులు, SGSW H\&ƒ…ک|€ھdـsY, ZP CEO, DDO\T, DLPO\T, MPDO\T, &ـ|ﺨP«{ MPDO\T, eTT“ RWS (DEE\T, AEE\T), APSPDCL (DEE\T, AEE\T), MEPMA (PD eT]jـTT CMM\T), DRDA (PD eT]jـTT APM\T), eT]jـTT Housing (PD, DEE\T, AEE\T) విభాగాధిపతులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కాంపిటీషన్‌కు 5 గ్రామాలు ఎంపిక

-రూ.1 కోటి గ్రాంట్ సాధించే అవకాశం

-పెద్ద ఎత్తున సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పీఎం సూర్య ఘర్ పథకం" ద్వారా ప్రతి జిల్లాలో 5,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలను 'మోడల్ సోలార్ విలేజ్'గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఏపీఎస్పీడీసీఎల్ ఎస్.ఈ, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఏ పిడి, నెడ్‌క్యాప్ అధికారులు, ఎల్డీఎం, డిపిఓలతో మోడల్ సోలార్ విలేజ్ లలో పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించాం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కాంపిటీషన్‌కు జిల్లా పరిధిలోని 5 గ్రామాలు నార్పల, యాడికి, కంబదూరు, రాప్తాడు, ఉరవకొండ గ్రామాలను ఈ పోటీ కోసం ఎంపిక చేశారన్నారు. ఈ రోజు నుండి రాబోయే 3 నెలల పాటు ఈ ఐదు గ్రామాల మధ్య 'సోలార్ కాంపిటీషన్' నిర్వహించబడుతుందని, పోటీ వ్యవధిలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏ గ్రామంలో అయితే అత్యధికంగా సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు ఏర్పాటు చేసుకుంటారో, ఆ గ్రామానికి కేంద్ర





ప్రభుత్వం రూ. 1 కోటి రూపాయిల ప్రోత్సాహక నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఈ గ్రామాలలో రాబోయే 3 నెలల పాటు ఎవరు ఎక్కువ చేస్తారో నివేదిక తెప్పించుకోవాలని, నివేదిక ఆధారంగా ఎంఎన్ఆర్ఈ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెనేవబుల్ ఎనర్జీ) ద్వారా 1 కోటి రూపాయల ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఎంపికైన గ్రామం బిల్లులను దశలవారీగా అప్‌లోడ్ చేయడం ద్వారా ఈ నిధులు విడుదలవుతాయన్నారు. ఈ గ్రాంట్ మొత్తాన్ని గ్రామంలోని ఇతర మౌలిక వసతులు మరియు అభివృద్ధి పనుల కోసం ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ వథకం ద్వారా ఇళ్లకు ఉచిత విద్యుత్ అందడంతో పాటు గ్రామానికి రూ. 1 కోటి అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున, ఎంపిక చేసిన ఐదు గ్రామాల (నార్పల, యాడికి, కంబదూరు, రాప్తాడు, ఉరవకొండ) ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి శైలజ, నెడ్ క్యాప్ మేనేజర్ కిషోర్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, డిపిఓ నాగరాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు.ఖం

ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలి యజమానులకు కమిషనర్ హెచ్చరిక



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎం. జశ్వంత్ రావు హెచ్చరించారు. నగరంలోని వలు డివిజన్లలో ఖాళీ స్థలాల్లో చెత్త, చెదారం, వ్యర్థాలు, పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు విపరీతంగా పెరగడం వల్ల దోమలు వృద్ధి చెంది చుట్టుపక్కల నివాసితులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండి మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, దీనిపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో నగరంలోని గుర్తించిన ఖాళీ స్థలాల యజమానులకు మునిసివల్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగింది. నోటీసు అందిన 3 రోజుల్లోగా తమ స్థలాలను పూర్తిగా శుభ్రం చేసి, చుట్టూ కంచె / ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇప్పటివరకు కొంతమంది యజమానులు స్పందించి తమ స్థలాలను శుభ్రం చేయించారని, వారిని కమిషనర్ అభినందించారు. అయితే మిగిలిన యజమానులు ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారిపై ఆంధ్రప్రదేశ్ మునిసివల్ కార్పొరేషన్ చట్టం – 1955 సెక్షన్ 130, 131 ప్రకారం రోజుకు రూ. 500 నుండి రూ. 5000 వరకు జరిమానా విధించడంతో పాటు, మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించి అయ్యే ఖర్చును యజమానుల నుండే వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయని యజమానులు భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, వారికి బకాయి ఉన్న ఖాళీ స్థల పన్ను (Vacant Land Tax) మరియు పెనాల్టీ మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాతే అనుమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర ఫిజియోథెరపీ, ఆదర్శ నర్సింగ్ కళాశాలలో "యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహణ..



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

అనంతపురం రూరల్‌లోని శ్రీ వెంకటేశ్వర ఫిజియోథెరపీ మరియు ఆదర్శ నర్సింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి







మరియు ఉపాధి అవకాశాల కల్పనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన ప్రతిభ, నైపుణ్యాలను నిరూపించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం వైద్య, ఆరోగ్య సేవా రంగంలో ఫిజియోథెరపిస్టులు, నర్సుల సేవలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు తమ విద్యతో పాటు మానవతా విలువలను అలవర్చుకుని సమాజానికి సేవ చేయాలన్నారు. అలాగే జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం మరియు మరమ్మతులతో పాటు ప్రజలకు సంక్షేమ వథకాలు సమర్థవంతంగా అందేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

– ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "యువత భవితకు భరోసా"







-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

అనంతపురం నగరంలోని కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, విద్యా సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మహిళా విద్యకు ఈ కళాశాల అందిస్తున్న సేవలు, విద్యార్థినుల ఆదరణ అభినందనీయం అన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు తరగతి గదుల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తామన్నారు. ప్రతి విద్యార్థిని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, కష్టపడి చదవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు కమ్యూనికేషన్, టెక్నాలజీ, ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం అని అన్నారు. అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని, ఇంటర్న్‌షిప్‌లు మరియు పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని కోరారు. జిల్లాలోని దీజ స్టడీ సర్కిల్‌ను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం యువతకు మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కృషికి అనుగుణంగా జిల్లాలో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

– ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రగతి, అన్నపూర్ణ, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

PGRS అర్జీలను నిర్దేశిత గడువులోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి






-జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్' (PGRS) ద్వారా ప్రజల నుండి 98 వినతులను ఎస్పీ నేరుగా స్వీకరించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, ప్రతి అర్జీని చట్టపరిధిలో సమగ్రంగా విచారించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా కుటుంబ కలహాల ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, మహిళా విభాగం డీఎస్పీ శివప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన బాధితులకు, వారి సహాయకులకు ఇస్కాన్ సంస్థ సౌజన్యంతో ఉచిత భోజన వసతి కల్పించారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో సంక్షేమం, అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని... వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే దిశగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. అనంతపురం రాంనగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహణ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వినతులను స్వయంగా స్వీకరించిన మంత్రి... ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి ... అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో... సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడుతోందని... తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తంగా... అనంతపురం రాంనగర్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా దృష్టి సారించడం... సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని కదిలించడం ప్రధానంగా నిలిచింది.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...







-జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :

ప్రజా సమస్యలను వేగంగా, పారదర్శకంగా, నిబంధనల మేరకు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ మందిరంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ఎస్)రెవెన్యూ క్లినిక్ కార్యక్రమా లకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ లో వచ్చినఅర్జీలనుఎప్పటికప్పుడు పరిష్కరించాలని అర్జీలను నాణ్యతగా పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదు అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కారానికి సంబంధితశాఖలఅధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం పై నిత్యం వర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని డివిజన్ స్థాయి అధికారులు కూడా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ,ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలప్రకారంగడువులోగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే భూసమస్యల పైప్రత్యేకదృష్టినిసారించాలని,రీసర్వేపూర్తయినగ్రామాల్లోసరిహద్దువివాదాలురికార్డుల్లోనితప్పులు, విస్తీర్ణపత్యాసాలు తదితర అంశాలపైవ చ్చేఫిర్యాదుల నుప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూ సమస్యలప రిష్కారంలోనిర్లక్ష్యంవ హిస్తేచర్యలుతప్పవని జాగ్రత్తగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్క రించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి అర్జీదారులతో నేరుగా మాట్లాడిన తర్వాతే నివేదిక సమర్పించాలని మాట్లాడిన తేదీ నమయాన్ని తప్పని సరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. క్షేత్రస్థాయి లోమండలస్థాయి అధికారులు ఖ చ్చితం గాప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమంలో హాజరుకావాలని పెండింగ్ లో ఉన్న అర్జీలను సత్వరమే వరిష్కరించాలని ప్రజల్లో 1100 సేవలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నేటి రోజున సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో కూడిన 497అర్జీలు వచ్చాయి. ఇందులో 255 రెవెన్యూ క్లినిక్ సంబంధించినవి కాగా ఇతర అర్జీలు 252 దాకా ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ,రెవెన్యూ అధికారి ఏ. మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లి కార్జున రెడ్డి , ఆనంద్, వెంకటనారాయణ ఆయా శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే ధ్యేయం... 'శక్తి యాప్'పై విస్తృత అవగాహన

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు.., జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో శక్తి బృందాల ప్రచారంలి

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 28 :





ఆవదలో ఉన్న మహిళలు, విజిటర్లకు తక్షణ రక్షణ అందించేందుకు రూపొందించిన 'శక్తి యాప్'పై జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా పోలీసులు, శక్తి బృందాల సభ్యులు క్షేత్రస్థాయిలో వర్యటించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాలలో మహిళలు, యువతులకు యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. స్మార్ట్ఫోన్లలో యాప్ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలి, అత్యవసర సమయంలో 'ఎస్ఓఎస్' (SOS) బటన్ ఎలా పనిచేస్తుందనే వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... "మహిళల రక్షణ, భద్రతకు పోలీసు శాఖ అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. ఆపదలో ఉన్నవారు శక్తి యాప్ ద్వారా సమాచారం అందించిన వెంటనే సమీపంలోని పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, శక్తి బృందాలు క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటాయి. మహిళలు, విద్యార్థినులు భయపడకుండా ఈ యాప్ను తమ ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకోవాలి" అని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వేధింపులు ఎదురైనా, ప్రమాదకర పరిస్థితులు తలెత్తినా వెనుకాడకుండా యాప్ సేవలను వినియోగించుకోవాలని శక్తి బృందాల పోలీసులు ఈ సందర్భంగా కోరారు.